# ద్రవ్యం

1. మార్పిడి మాధ్యమంగా, విలువల కొలమానం అందరూ అంగీకరించి ఉపయోగించేది?

జ. ద్రవ్యం

2. వినిమయ సాధనంగా అందరూ అంగీకరించేది. విలువకొలమానంగా ఉపయోగించేది ద్రవ్యమని నిర్వచించింది?

జ. క్రౌథర్

3. వస్తువులకు, వస్తువులను మార్పిడి చేసుకోవడాన్ని ఏమంటారు?

జ. వస్తు మార్పిడి పద్ధతి

4. వస్తు మార్పిడి పద్ధతిని ఏమని పిలుస్తారు?

జ. బార్టరు పద్ధతి

5. వస్తు మార్పిడి స్థానంలో ఏ ఉమ్మడి కొలమానం ప్రవేశపెట్టారు?

జ. ద్రవ్యం

6. ఎవరి కాలంలో ప్రజలు బిసాంత్ అనే బంగారు నాణెం ద్రవ్యరూపం(కరెన్సీ)గా ఉపయోగించారు?

జ. రోమన్లు

7. ఎవరి కాలంలో ప్రజలు పానా అనే వెండి నాణెం ద్రవ్య రూపంగా ఉపయోగించారు?

జ. మౌర్యులు

8. అప్పు ద్రవ్యం (క్రెడిట్ మనీ)కాగితపు ద్రవ్యం(పేపర్ మనీ) ఏ కాలంలో బాగా అభివృద్ధి చెందాయి?

జ. ఆధునిక కాలం

9. ఆధునిక ఆర్థిక వ్యవస్థలను ఏ ఆర్థిక వ్యవస్థలుగా పిలుస్తున్నారు?

జ. ద్రవ్య ఆర్థిక వ్యవస్థ

10. ద్రవ్యమునకు పూర్వం ఏ విధానం అమల్లో ఉండేది?

జ. వస్తు మార్పిడి

11. వ్యక్తి తాను ఉత్పత్తి చేసిన వస్తువులను ఇతర వస్తువులతో మార్పిడి చేసుకునే విధానం?

జ. వస్తు మార్పిడి

12. ఏదైతే ద్రవ్యం విధులు నిర్వహిస్తుందో దానినే ద్రవ్యం అంటారని నిర్వచించింది?

జ. వాకర్

13. ఏ వస్తువుకు అయితే సర్వాంగీకారం ఉంటుందో, దాన్ని ద్రవ్యంగా నిర్వచించినవారు?

జ. సెలిగ్‌మన్

14. ద్రవ్యం ముఖ్యమైన విధులు ఎన్ని?

జ. నాలుగు

15. ద్రవ్యం ముఖ్య లక్షణం?

జ. అందరి ఆమోదం పొందినదై ఉండాలి.

16. ఓ వస్తువు మరొక వస్తువుకు బదులు మార్పిడి చేయడానికి మారుగా ఆవస్తువు విలువను ద్రవ్యరూపంలో చెల్లించడాన్నేమంటారు?

జ. వినిమయ మాధ్యమం

17. అన్ని వస్తు సేవల విలువలను కొలిచే కొలమానమే?

జ. ద్రవ్యం

18. వస్తు సేవల విలువను ద్రవ్య రూపంలో చెబితే అది ఆ వస్తువు?

జ. ధర

19. దూరాన్ని కొలవడానికి మీటరు లాగే విలువను కొలవడానికి ప్రమాణం?

జ. ద్రవ్యం

20. రుణాలను ఇచ్చిపుచ్చుకోవడానికి ఓ స్థిరమైన మాధ్యమంగా ఉపయోగపడేది?

జ. ద్రవ్యం

21. చెల్లింపుల ఒప్పందాలు, వ్యవహారాలు అన్ని దేనితో జరుగుతాయి?

జ. ద్రవ్యం

22. ద్రవ్యం దేనిగా కూడా ఉపయోగపడుతుంది?

జ. మూల్య నిధిగా

23. పరపతికి ప్రాతిపదిక?

జ. ద్రవ్యం

24. ద్రవ్యమును ఎన్ని రకాలుగా వర్గీకరించవచ్చు?

జ. రెండు

25. న్యాయాత్మకమైన టెండరు ద్రవ్యమంటే?

జ. చట్ట సమ్మతమైంది

26. భారతదేశ రిజర్వు బ్యాంకు జారీ చేసిన కరెన్సీ?

జ. నాయాత్మక టెండరు ద్రవ్యం

27. చట్ట సమ్మతిలేని ద్రవ్యం?

జ. ఐచ్ఛిక ద్రవ్యం

28. చెక్కులు, డ్రాఫ్టులు, బాండులు, డిబెంచర్లు, బ్యాంకు క్రెడిట్ కార్డులు, బిల్స్ ఆఫ్ ఎక్స్ఛేంజ్, హుండీలు ఏ ద్రవ్యమునకు ఉదాహరణలు?

జ. ఐచ్ఛిక ద్రవ్యం

29. ఐచ్ఛిక ద్రవ్యం దేనిపై అంగీకరిస్తారు?

జ. నమ్మకం, విశ్వాసం

30. ఖతాదారు బ్యాంకును తను జమ కట్టిన సొమ్ము నుంచి తను చెప్పిన వ్యక్తికి గాని తనకు గాని కొంత సొమ్మును జారీ చేయమని చెప్పే ఆజ్ఞ?

జ. చెక్కు

31. డ్రాఫ్టులను జారీ చేసేది?

జ. బ్యాంకులు(వాణిజ్య బ్యాంకులు)

32. డ్రాఫ్టులు వేటికంటే ఆమోదయోగ్యమైనవి?

జ. చెక్కులు

33. బాండు అనేది ఓ?

జ. ఆర్థిక సెక్యూరిటీ

34. బేరరుకు కొంత నిర్ణీతకాలం తర్వాత నిర్ణీత వడ్డీతో చెల్లిస్తామని వాగ్దానం చేసే కాగితపు పత్రమే?

జ. బాండు

35. కంపెనీలు, సంస్థలు, ఓ నిర్ణీత వడ్డీతో జారీచేసేది?

జ. డిబెంచర్లు

36. కొనుగోలుదారు, అమ్మకందారు మధ్య సంతకాలతో బిల్లులు ఏర్పడతాయి. వీటినే ఏమంటారు?

జ. బిల్స్ ఆఫ్ ఎక్స్ఛేంజ్‌లు

37. ప్రాంతీయ భాషల్లో గానీ, జాతీయ భాషలో గానీ రాసిన బిల్స్ ఆఫ్ ఎక్స్ఛేంజ్‌లను ఏమంటారు?

జ. హుండీలు

SAKSHI

38. హుండీ అంటే?

జ. వసూలు చేయడం

39. ద్రవ్య సప్లయ్ ఓ?

జ. నిధి భావన

40. ద్రవ్య సప్లయ్ దేనిని నిర్ణయిస్తుంది?

జ. వడ్డీ రేటు

41. పరపతి లభ్యతను, పెట్టుబడి పరిమాణాన్ని ఉత్పత్తిని, జాతీయాదాయాన్ని ఉద్యోగితా స్థాయిని ప్రభావితం చేసేది?

జ. ద్రవ్య సప్లయ్

42. ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యం అంతా దేనిలో భాగం?

జ. ద్రవ్య సప్లయ్

43. ద్రవ్య సప్లయ్‌లో ఎన్ని భాగాల్నుయి?

జ. 1. కేంద్ర బ్యాంకు జారీ చేసిన కరెన్సీ
2. వాణిజ్య బ్యాంకులు సృష్టించే డిమాండ్ డిపాజిట్లు

44. ఏ దేశంలోనైనా కేంద్ర బ్యాంకు మాత్రమే జారీ చేసేది?

జ. కరెన్సీ

45. కరెన్సీ ఎన్ని రకాలు ?

జ. రెండు 1. కరెన్సీ 2. నాణెములు

46. బ్యాంకు డిపాజిట్లు దేనిలో ముఖ్యమైన భాగం?

జ. ద్రవ్య సప్లయ్

47. అభివృద్ధి చెందిన దేశాల్లో ద్రవ్య సప్లయ్‌లో ఎంత శాతం వరకు బ్యాంకు డిపాజిట్లు ఉంటాయి?

జ. 80 శాతం

SAKSHI